వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 59
శుక్రవారం | 25 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



8లో

## ఇనగాలకే టికెట్ ఇవ్వండి

తొలి జాబితాలోనే పేరు ప్రకటించాలి

పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నేతల డిమాండ్

లేకుంటే మూకుమ్మడి రాజీనామా



# తాట తీద్దాం.. సత్తా చాటుదాం

**బలం, బలగం ఉన్నా చిన్నచూపేనా..?**

**దశాబ్దాలుగా పద్మశాలీలకు అన్యాయమే**

**24 నియోజకవర్గాల్లో డిసైడింగ్ ఓటర్లు**

**యుద్ధ భేరీతో ఐక్యత చాటినా.. సీట్ల కేటాయింపులో దక్కని ప్రాధాన్యం**

**కేసీఆర్, కేటీఆర్‌లను ఒడిద్దాం.. కులస్తులను గెలిపించుకుందాం..**

(గడ్డం కేశవమూర్తి, ఎడిటర్)

అస్సలు లెక్కలేనట్టుగా చూస్తుంటే ఇంకా భరించాలా..? ఇంత పెద్ద బలం, బలగం ఉన్నా పట్టించుకోకుంటే ఏమని భావించాలి. దశాబ్దాలుగా అన్యాయం జరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటున్నామంటే చేతగానీ తనం ఎవరిదనుకోవాలి..? ఐక్యంగా ముందుకు సాగాల్సిన సమయంలో కూడా ఏమీ పట్టనట్టుగా వ్యవహరిద్దామా..? సరైన సమయంలో మేల్కొని సమష్టి నిర్ణయంతో మనల్ని మనం ఏలుకుందామా..? ఆశకుపోయి వెనుక సీటుకే పరిమితమవుదామా..? సరిగ్గా ఆలోచించే సమయమిదే.. సమయస్ఫూర్తిగా వ్యవహరించాల్సిన అవకాశం కూడా ఇదే. రాజకీయ పార్టీలు గతంలో చేసిన చేదు అనుభవాలను నెమరువేసుకుంటూ జాగ్రత్త పడాల్సిన తరుణం ఆసన్నమైంది. ఓట్లు మనవే.. సీట్లు మనవే అన్న నినాదంతో ఒక్కటవుదాం.. రానున్న ఎన్నికల్లో సత్తా చాటుదామన్న అభిప్రాయాన్ని పద్మశాలీలు వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో..



8లో

తహసీల్దార్ కార్యాలయాల ఎదుట

## బీజేపీ నిరసన

## కాంగ్రెస్ ఖాళీ అవుతోంది

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ లో చేరిక



8లో..



8లో

## ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

# తాట తీద్దాం.. సత్తా చాటుదాం


ఫైల్ ఫొటో, కోరుట్ల

**బలం, బలగం ఉన్నా చిన్నచూపేనా..?**

**దశాబ్దాలుగా పద్మశాలీలకు అన్యాయమే**

**24 నియోజకవర్గాల్లో డిసైడింగ్ ఓటర్లు**

**యుద్ధ భేరీతో ఐక్యత చాటినా.. సీట్ల కేటాయింపులో దక్కని ప్రాధాన్యం**

**కేసీఆర్, కేటీఆర్‌లను ఓడిద్దాం.. కులస్తులను గెలిపించుకుందాం..**

**(గడ్డం కేశవమూర్తి, ఎడిటర్) :** ఇప్పటివరకు చెట్టు కొకరు..పుట్టకొకరుగా ఉన్న పద్మశాలీలు 2023 ఆగస్టు 13న జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన పద్మశాలి యుద్ధ భేరీతో సత్తా చాటారు. రాష్ట్రం నలుమూలనుంచి పద్మశాలీలు వేలాదిగా తరలి వచ్చి సభ సక్సెస్ చేశారు. నభూతో..నభవిష్యత్ అన్న రీతిలో సాగిన ఈ సభలో పద్మశాలీలు ఐక్యతను చాటుకోవడం శుభపరిణామంగా భావిస్తున్నారు. అయితే రాష్ట్రంలోని 24 శాసన సభ స్థానాల పరిధిలో పద్మశాలీ ఓటర్లే అధిక సంఖ్యలో ఉన్నందును అక్కడ వారికే టికెట్ కేటాయించాలంటూ అధికార పార్టీ నేతలకు పద్మశాలీ ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పిస్తే ఒక్క సంగారెడ్డిలో మినహా మరెక్కడా సీట్లు కేటాయించకపోవడాన్ని పద్మశాలీలు జీర్ణించుకోలేక పోతున్నారు. పద్మశాలీలు అధికంగా ఉన్న ఏరియాల్లోనూ వెలమ, రెడ్డి కులస్తులకు టికెట్లు కేటాయించడంపై మండిపడుతున్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ లతోపాటు బీఆర్ ఎస్ అభ్యర్థులను మట్టి కరిపించి నేతన్నలంటే ఏంటో రుచి చూపించాలని పద్మశాలి ప్రతినిధులు పిలుపునిస్తున్నారు.

### చిన్నచూపేనా..?

రాష్ట్రంలో పద్మశాలీలు ప్రభావితం చూపే అసెంబ్లీ స్థానాలు సుమారు ముప్పైకి పైగానే ఉన్నాయి. పాతిక స్థానాల్లో మెజార్టీ ఓటర్లు పద్మశాలీలే. బీసీ సామాజిక వర్గంలో పెద్ద బలగం ఉన్న కులానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తీవ్ర అన్యాయం జరిగిన మాట వాస్తవం. సరే.. అదంతా గతం దాన్నే వల్లెవేసుకుంటూ కాలం వృథా చేసుకోవడం మూర?త్వమే. మరీ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత జరుగుతున్న తంతేంటో కులస్తులంతా గమనించాల్సిన అవసరం ఉంది. 2014 జూన్ 2 న పుట్టుకొచ్చిన కొత్త రాష్ట్రంలో బతుకులు మారుతాయని ఎదురు చూస్తున్న పద్మశాలీ కులబాంధవులకు అరచేతికి తేనె పూసి మోచేతిని నాకించినట్టు పార్టీలన్నీ అన్యాయమే చేస్తున్నాయి. మంచిరోజులొస్తాయని ఎదురుచూస్తూ సమయాన్నంతా వృథా చేసుకుంటున్న మనకు కనీసం మూడో విడత అసెంబ్లీ ఎన్నికల్లోనైనా సరైన ప్రాధాన్యం దక్కుతుందనుకుంటే అదీ నెరవేరక మరింత అన్యాయానికి గురయ్యే దుస్థితి దాపురించింది. అసలు మనం చేసిన దౌర్భాగ్యం ఏంటి..? అధికార పార్టీ ఎందుకు ఇంతటి నిరాదరణకు గురి చేస్తోంది.



### సింగిల్ డిజిట్ దాటని కులాలకే అగ్రతాంబూలం..

చావు తలలో మెడపెట్టి రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ను నమ్మడమే మనం చేసిన పాపమా.? ఆయన వెన్నంటి ఉంటూ, ప్రతి ఎన్నికలో ఆత్మగౌరవ పార్టీకి చెడ్డపేరు రావొద్దని, కష్టనష్టాలను ఓర్చుకుంటూ సీఎం చెప్పిన పనులే కాకుండా అదనంగా శ్రమించి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కీలకంగా వ్యవహరించడమే మన చేతగానీ తనమా..? రాష్ట్రమంతా తిప్పికొడితే సింగిల్ డిజిట్ దాటని కులాలకేమో అగ్రతాంబూలం ఇస్తూ, అన్నింట్లో అతికీలకమైన పద్మశాలీ సామాజిక వర్గాన్ని మాత్రం అంటీముట్టనట్టుగా చూస్తున్న ఆయన తీరును కులస్తులమంతా ఇప్పటికైనా గమనించకపోతే మనల్ని ఎవరూ బాగు చేయలేరు.

### క్రరు కాల్చి వాతపెట్టాలి..

ఎంతో ఘన చరిత్ర ఉన్న పద్మశాలీ కులాన్ని తక్కువగా చూస్తున్న ప్రస్తుత సీఎం కేసీఆర్ తోపాటు భవిష్యత్ లో కూడా ఇదే పంథాను అనుసరించాలనుకునే ప్రతి రాజకీయ పార్టీ నాయకుడికి క్రరు కాల్చి వాతపెట్టాలి. మనలో వస్తున్న చైతన్యాన్ని చూసి నీటి మీద దెబ్బలెక్క పార్టీల పెద్దలు ఇచ్చే శుష్క వాగ్దానాలను పట్టించుకోకుండా బలంగా నిలబడి గిరి గీసి బరిలో కొట్లాడడానికి పద్మశాలీ కులస్థులంతా సిద్ధం కావాలి. పద్మశాలీలంటే కేవలం తమ అదుపాజ్ఞల్లో ఉండేవారే తప్ప తమనెప్పుడు ఎదిరించే సత్తా వారిలో లేదనుకునే నేతలందరికీ చెంప చెల్లుమనిపించేలా సమాధానం చెప్పాలి. మనం ఓట్లేస్తే వారు అసెంబ్లీ గుమ్మం తట్టే పరిస్థితికి చరమగీతం పాడి మన ఓట్లను మనమే వేసుకుని మన కులస్థులనే చట్టసభల్లోకి పంపి హక్కులను బాజాప్తా సాధించుకోవాలి.

### కలిసి కట్టుగా కదులుదాం..

ఈ తరం ఎలాగోలా నెట్టుకొచ్చాం. మన కాలం తీరిపోయిందిలే అని పలువురు కుల పెద్దలకు అనిపించొచ్చు అందులో తప్పు లేదు. మరీ రాబోయే తరానికి మనం ఏం సాధించిపెట్టినట్టుగా చెప్పుకుందాం. రాజకీయంగా అన్యాయానికి గురవుతున్న తీరును చూసి స్పందించలేదని రేప్పొద్దున మన వారసులే అడిగితే ఏ సమాధానం చెబుదాం..తల ఎక్కడ పెట్టుకుందాం. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే, కేవలం ఓట్ల కోసమే మన బలాన్ని గుర్తించే పార్టీలన్నింటికీ గట్టి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. కలిసి కట్టుగా అందరం కదిలి రాజకీయ నాయకుల అసలు సిసలు 'అంతర్గత రాజకీయాన్ని' ఎండగడుతూ కుట్రలను కూకటి వేళ్లతో సహ పెకిలించాల్సిన తరుణం ఆసన్నమైంది. పార్టీల పెద్దలంతా కుక్కకు బొక్కేసినట్టుగా వ్యవహరిస్తూ, మన జీవితాలతో ఆడుకుంటుంటే ఇక సహించబోమని చాటాల్సిందే. తాత్కాలిక ప్రయోజనాలకు సొంగ కార్చుకుంటూ శాశ్వత ప్రాతిపదికన తమ కిందే సాగిలా పడుతామనే కాలం చెల్లబోదని భీష్మించాల్సిందే. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మన ప్రాధాన్యాన్ని మనమే గౌరవించుకోవాలి.. మన ప్రాతినిధ్యం శాసన సభలో చాటడానికి కులస్థులను బంపర్ మెజార్టీతో పంపించాల్సిందే. ఎవరో వస్తారని, ఏదో ఇస్తారని సమయాన్ని వృథా చేసుకోకుండా మన సీట్లను మనమే కేటాయించుకుని మన ఓట్లను మనమే వేసుకుందాం.. మన బలమేంటో సమస్త ప్రపంచానికి చాటి చెప్పుదాం.

## జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమస్యల పరిష్కారంతో పాటు అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండాలని హనుమకొండ జర్నలిస్టుల పరపతి, పొదుపు సంఘం అధ్యక్షుడు అలువాల సదాశివుడు అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని నిత్య బంకెట్ బ్యాంకెట్ హాల్‌లో సంఘం సర్వ సభ్య సమావేశం ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సంఘంలోని జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు ఇప్పించేందుకు కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అదే విధంగా హనుమకొండ పరపతి సంఘం శాశ్వత భవన నిర్మాణంలో ప్రభుత్వం నుంచి స్థలం పొంది అందులో భవనం నిర్మించాలని కోరారు. పూర్వ కమిటీని కొనసాగించాలని ఏకగ్రవంగా తీర్మానించారు. అనంతరం ఇటీవల ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన సంఘంలోని సభ్యులందరికీ పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో సన్మానించారు. ఈసమావేశంలో సంఘం నాయకులు సాయిప్రదీప్, కంకణాల సంతోష్, కొల్ల కృష్ణకుమార్, సత్యం, గోకారపు శ్యాం, వలిశెట్టి సుధాకర్, బుచ్చిరెడ్డి, సాయిరాం, సదయ్య, అమర్, సుధాకర్, అంజీ, వెంకన్న, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అనుమతి లేని కళాశాలలకు వత్తాసు పలుకుతున్న హనుమకొండ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమఖ్యా (ఏఐఫ్ డీఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్ని ప్రైవేటు కళాశాలలు ఒక పర్మిషన్ తీసుకొని పదుల సంఖ్యలో కళాశాలలో నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు జంకుతున్నారన్నారు.



## తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీజేపీ నిరసన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్, హనుమకొండ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ అధ్యక్షతన వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన హనుమకొండ కార్యాలయాల ఎదుట నిరసన కొనసాగించారు. డబుల్ బెడ్ రూములు, దళిత బంధు, బీసీ బంధు, నిరోద్యగ భృతి హామీలను అర్హులైన అందరికీ వెంటనే విడుదల చేయాలన్న డిమాండ్ తో తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చిన బీజేపీ నాయకులు కలెక్టర్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీజేపీ ఇంచార్జి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నేత గంట రవికుమార్, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమళ్ళ మహేష్, వరంగల్ బీజేపీ ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ అడెపు వెంకటేష్, జిల్లా పదాధికారులు, పలు మోర్చా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతోపాటు జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ వి.మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, గురుమూర్తి శివకుమార్, డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, కొండి జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, కార్యకర్తలను అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తు పై విడుదల చేశారు.

## గంజాయి స్మగ్లర్‌పై పీడీ యాక్ట్



**వరంగల్ వాయిస్, ములుగు :** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న గంజాయ్ స్మగ్లర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన చెక్క కుమార స్వామికి ఆత్మకూరు ఇన్ స్పెక్టర్ రవిరాజు హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందుకున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతాల్లో విక్రయించేవాడు. ఈ ఏడాది మే 29న నిందితుడు కారులో రూ.24 లక్షల విలువ గల 120కేజీల గంజాయిని హైదరాబాద్ కు తరలిస్తుండగా ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితుడిపై ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదు కావడంతో పాటు మహారాష్ట్ర లోను రెండు కేసులు నమోదు కాబడ్డాయి. దేశ అభివృద్ధికి కీలకంగా నిలిచే యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చి యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ గంజాయి విక్రయదారులను హెచ్చరించారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రణీత్, సంతోష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాషబోయిన సంతోష్‌లు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. భీమారంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రెండో రోజు జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ లు తెలియజేశారు. అలాగే ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేల్పుల చరణ్ యాదవ్, కసరబోయిన రవితేజ, మాచర్ల రాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులుగా కేసరి ఉపేందర్, కే.కుమారస్వామి, జక్కుల భాను, జిల్లా సమితి సభ్యులుగా కే.కుశల్, జి.సంజయ్ గాంధీ, కొల్లారి సాయి, ముంజ పూర్ణ, చిర్ర సాయి చంద్, ఎల్.లోకేష్, కే.మహేష్, హరీష్, పవన్, బి.రంజిత్, కే.మనోహర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన సమితిని 24మంది విద్యార్థి ప్రతినిధులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్‌లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా క్రమశిక్షణతో కూడిన సంఘ నిర్మాణం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించి జిల్లాలో ఏఐఎస్ఎఫ్‌ను అగ్రగామిగా నిలబెడతామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడానికి కారణమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసముద్రం మండలం ఇంటికన్నే, కోరుకొండపల్లి, కల్వల కాట్రపల్లి గ్రామాలకు చెందిన 300మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పల కాపాడుకుంటూ వారికి ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, రైతు సమితి సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి

### జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సెప్టెంబర్ 9న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని, పెద్దమొత్తంలో కేసులను రాజీ చేసుకోవాలని, లోక్ అదాలత్ లో రాజీచేసుకుని సామరస్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని, లోక్ అదాలత్ లో రాజీపడితే ప్రశాంతతతో పాటు డబ్బుకూడా ఆదా అవుతుందని, రోజు రోజుకు పెరిగిపోతున్న కేసులను తగ్గించాలంటే లోక్ అదాలత్ లే ఏకైక మార్గమని మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి చంద్ర శేఖర ప్రసాద్ అధ్యక్షత జరిగిన సమావేశంలో తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులను పెద్ద మొత్తంలో రాజీ చేయడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, కోర్ట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి క్రాంతికుమార్, జీపీ కొంపెల్లి వెంకటయ్య, అడిషనల్ జీపీ ఆనంద్, స్పెషల్ పీపీ పద్మాకర్ రెడ్డి, పీపీ చిలకమారి వెంకటేశ్వర్లు, అడిషనల్ పీపీలు, మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ, తొర్రూరు, మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, అన్ని సర్కిళ్లకు చెందిన సర్కిల్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ కృషీవలుడు మండల్



**వరంగల్ వాయిస్, సుబేదారి :** మండల్ కమిషన్ రిపోర్ట్ ద్వారా భారత దేశంలో సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మహానేత బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కొనియాడారు. బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన 105వ మండల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫారసుల మేరకే భారతదేశంలో 52శాతం ఉన్న ఇతర వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయని అభిప్రాయపడ్డారు. ఓబీసీల అభివృద్ధికి సంక్షేమానికి తన మండల కమిషన్ రిపోర్టులో 40సిఫారసులు చేస్తే ఒక్క రిజర్వేషన్లు తప్ప ఏ ఒక్క సిఫారసుని ఏ ప్రభుత్వం కూడా అమలు చేయటానికి ముందుకు రాకపోవడం వలన దేశంలో ఓబీసీల పరిస్థితులలో ఏమాత్రం మార్పు లేదని అన్నారు. ఓబీసీల కులగణన చేపట్టాలని, ఓబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, మండల కమిషన్ సిఫారసు చేసినా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. మండల్ కమిషన్ సిఫారసులకు వ్యతిరేకంగా దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమించి ఓబీసీలకు అన్యాయం చేశారని అన్నారు. సామాజిక వెనుకబాటుతనంపై పోరాటం అనేది ముందుగా వెనకబడిన ప్రజల మెదళ్లలో మొదలవ్వాలని తన జీవితాంతం సామాజిక న్యాయం కోసం పోరాడిన నేత బీపీ మండల్ బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకైన మండల్ విగ్రహాన్ని కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## మన ఆలోచన విస్తృతంగా ఉండాలి

### వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్



**వరంగల్ వాయిస్, కే యూ :** "మన ఆలోచన విస్తృతంగా ఉండాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బీసీ సెల్ సంచాలకుడు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలోని మహాత్మా జ్యోతి రావు పులే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యాలయంలో విశ్వవిద్యాలయ బీసీ సెల్ ఆధ్వర్యం లో నిర్వహించిన "105వ బిందేశ్వర్ ప్రసాద్ మండల్" జయంతి సభలో ముఖ్య అతిథిగా విచ్చేసి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ సామాజిక అంశాలపై స్పందించాలి, ప్రశ్నించాలి అన్నారు. సంస్కరణలు, రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ సేవలను కొనియాడారు. బీసీలలో ఐక్యత, రాజకీయ చైతన్యం అవసరం అన్నారు. బ్రిటిష్ కాలంలోనే సాహు మహారాజు బీసీలకు రిజర్వేషన్ ప్రతిపాదించి, అమలు చేశారని గుర్తు చేశారు. శ్రమ దైవంతో సమానం అన్నారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో బీసీ కులాలు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ఎన్నో కమిషన్లు బీసీల ఆర్థిక, సామాజిక సమస్యల పై రిపోర్టులు అందచేశాయన్నారు. ఒక సామాజిక ఎజెండాతో ముందుకు పోవాలని, పూలే దంపతులు గొప్ప సంస్కర్తలని, వారి సేవలు ఒక్క వర్గానికి పరిమితం కావద్దన్నారు, అక్షరాస్యతే ఆయుధం అన్నారు. మహనీయులను స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీ రాజు సంయోజకుడిగా వ్యవహరించారు.

# కాంగ్రెస్ లో చేరిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన ముఖ్య అనుచరులతో శుక్రవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దళ్వీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రహీమున్నిసా తన ముఖ్య అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ కోసం అహర్నిశలు కొట్లాడి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రహీమున్నిసా పై 153కేసులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం కొట్లాడిన రహీమున్నిసా పై ఉన్న కేసుల్లో ఇప్పటి వరకు ఏ ఒక్క కేసు ఎత్తేయలేదని, మైనారిటీలను, తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను విస్మరించిందని, వారికి ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రహీమున్నిసాతో పాటు ముఖ్య అనుచరులైన మహమ్మద్ నజీమా బేగం, మహమ్మద్ నిజాముద్దీన్, మహమ్మద్ సాబీర్, మహమ్మద్ సమీర్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయూబ్, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ బాఖీ, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మైనారిటీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# నీతికి, నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే పెద్ది

**చవకబారు ఆరోపణలు చేస్తే సహించం**

**బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి**



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నాటి తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు మా నాయకుడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని, అలాంటి ప్రజనాయకుడిపై కొందరు వ్యక్తులు దీక్షల పేరుతో చవకబారు ఆరోపణలు చేస్తున్నారని వాటిని సహించమని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఓ వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అవకతవకలు ఉన్నాయనే కారణంతో దీక్షలు చేస్తున్నానని చెబుతూ మా నాయకుడిపై పస లేని ఆరోపణలతో బురదజల్లుతున్నారని మండిపడ్డారు. నా రాజకీయ అనుభవంతో చెబుతున్నా ఎమ్మెల్యే పెద్ది హయాంలో మండలానికి వచ్చిన నిధులు గతంలో ఎప్పుడూ మంజూరు కాలేదని, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలకు మోక్షం కలుగుతున్నాయని అన్నారు. పెద్దిని విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని, నిజంగా సంక్షేమ పథకాల ఎంపికలో ఏమైనా లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తీదుకురావాలే గాని దీక్షల పేరుతో నాటకాలు ఆడొద్దన్నారు.

ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న నాయకుడు పెద్ది మరోసారి ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీతో గెలవబోతున్నారని, చెన్నారావుపేట మండలం నుంచి కూడా ఎవరు ఊహించని విధంగా ప్రజలు పెద్దికి మెజార్టీ అందించబోతున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఐపీఎస్ మురళీధర్‌కు అభినందనలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్ డీసీపీ గా విధులు నిర్వహిస్తున్న దాసరి మురళీధర్ కు ఇటీవల ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) గుర్తింపు లభించడంపై వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు వన్నాల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మురళీధర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్ వేముల సదానందం నేత పాల్గొన్నారు.

# గంగసాని నవీన్‌కు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా విభాగ పరిశోధకుడు గంగసాని నవీన్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గంగసాని నవీన్ "ఎడ్యుకేషనల్ ఇనియ్యేటివ్ క్యారీడ్ అవుట్ బై ది ఐ.టీ.డీ.ఏ, భద్రాచలం ఏ స్టడీ (educational initiative carried out by the ITDA bhadrachalam - a study) అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఘంటా రమేష్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. భద్రాచలానికి చెందిన డాక్టర్ గంగసాని నవీన్ భద్రాచలంలోని కాలేజీ అఫ్ టీచర్ ఎడ్యుకేషన్ (ట్రైబల్ వెల్ఫేర్) నందు టీచర్ ఎడ్యుకేటర్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ గంగసాని నవీన్ ను అభినందించారు.

# కామర్స్ విభాగంలో రాధికా కొప్పులకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ పరిశోధకురాలు రాధికా కొప్పులకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రాధిక కొప్పుల "రోల్ అఫ్ బ్యాంక్స్ ఇన్ ఫైనాన్సియల్ ఇంక్లుసన్ – ఎ స్టడీ అఫ్ ఏపీజీవీబీ (role of banks in financial inclusion -- a study of APGVB)అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ రాధిక కొప్పుల ప్రస్తుతం బొల్లికుంట, వరంగల్ వాగ్దేవి కాలేజీలోని ఎంబీఏ డిపార్టుమెంటు లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాధిక కొప్పులను అభినందించారు.

# పంట రుణాలను మాఫీ చేయాలి



**వరంగల్ వాయిస్, కన్నాయిగూడెం :** రైతులు 2022 వరకు తీసుకున్న రుణాన్ని మాఫీ చేయాలని వైఎస్ఆర్ టీపీ కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు కలవచర్ల భిక్షపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2018 వరకు రుణమాఫీ చేస్తానన్నది మొదటి సారి ప్రభుత్వం ఏర్పాట్కైనప్పటి వాగ్ధానమన్నారు. కాని రెండోసారి అధికారంలోకి వచ్చినా దాన్నే పరిగణలోని తీసుకుంటాననడం రైతులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. రైతు ప్రభుత్వమని ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సమస్యలను పట్టించుకోవాలన్నారు. కూట్లె రాయి తీయనోడు ఏట్లో రాయి తీసిన చందంగా రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతుంటే పంజాబ్ రైతులపై ఆసక్తి చూపి అక్కడి వారికి పరిహారం చెల్లిస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నా రైతులు దెబ్బమీద దెబ్బతో ఇప్పటి వరకు కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐనా కేవలం 2018వరకు రుణం తీసుకున్న రైతులకే రుణమాఫీ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా 2022వరకు రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ఆందోళనలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీజేపీ కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరకాల రూరల్ మండలం కామారెడ్డి పల్లె గ్రామంలో మొదలు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హుబ్లీ ధార్వాడ్ హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెల్లద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురుప్రసాద్, కొత్తగూడెం ప్రభారి, కౌన్సిలర్ దేవునూరి మేఘనాథ్, బీజేపీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు తిరిగి సీటు కేటాయించటంపై ముదిరాజులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ సభ్యులు, చిన్నగుడూరు మండల ఉగ్గంపల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. డోర్నకల్ మండల పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకునందున శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు మారబోయిన రాంభద్రం ఎమ్యెల్యే తో మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నబోయిన ఆంజనేయులు, టీఎంఎంఎస్ యూత్ కార్యదర్శి తురక గోపాల్, తోడేళ్లగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య, బూరుగుపాడు ఉపసర్పంచ్ నీలం కృష్ణ, గొల్లచర్ల ఉపసర్పంచ్ గొడుగు సురేష్, మండల ఉపాధ్యక్షుడు రెడ్డబోయిన శంకర్, పట్టణ అధ్యక్షుడు మామిడి రామ్మూర్తి, కేశవర్ధన్,చన్నబోయిన వెంకటేశ్వర్లు, సైదులు, పీకే ఉపేందర్, పంగ నాగేశ్వరరావు, మండల మత్స్యసొసైటీ సభ్యులు ఉన్నారు.

# మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మీసేవ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మీసేవ నిర్వాహకులు అందరూ కలిసి స్థానిక తహసిల్దార్ కు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనేక రకాల సమస్యలతో మీసేవ నిర్వాహకులు సతమవుతున్నా, గత పది సంవత్సరాల నుంచి పెంచని కమీషన్లు, షాపుల కిరాయిలు, కరెంట్ బిల్లులు, ఇంటర్నెట్ బిల్లులు పెరిగినా కూడా మీసేవ కమిషన్లు పెంచకపోవడం, స్టేషనరీ ధరలు కూడా విపరీతంగా పెంచారన్నారు. అనేక రకాల సర్వీస్ లు మీసేవ నుంచి తొలగించడం జరిగిందన్నారు. కాబట్టి ఈ విషయాల పైన మీ సేవ నిర్వాహకులకు న్యాయం చేయాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం కమీషన్లు పెంచాలని, మీసేవ నిర్వాహకులకు కనీస సౌకర్యాలైన హెల్త్ ఇన్సూరెన్స్, కరెంటు బిల్లు ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మీసేవ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున కోరారు. ఈ సమస్యలపైన తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుక అయిలయ్య, సబ్బని రవి, రమేష్, ప్రసాద్ గోపీచంద్, చెన్నారావుపేట మండలంలోని మీసేవ కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**వరంగల్ వాయిస్, రేగొండ :** సీఎం కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి తెలంగాణ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేగొండ బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నారనే సమాచారంతో వారిని రేగొండ మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తున్న బీజేపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ పోలీసులు ఇబ్బందుల గురి చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మనోహర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, కార్యవర్గ సభ్యుడు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు చల్లా విక్రం, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సయ్యద్ గాలిఫ్, బీజేవైఎం జిల్లా నాయకుడు గణేష్ , తోట తిరుపతి నాయకులు దయ్యాల కిరణ్, తూర్పాటి మల్లేష్ , కౌడగాని రాకేష్, మాచపాక సతీష్, దాసరి అనిల్, సామల నరేందర్ పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే చల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి (చందు), నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు అట్టం బాబు, రాచర్ల కిరణ్, మిన్నపురం సంతోష్, రాయరాకుల రఘు, ఆంధ్రప్రభ రిపోర్టర్ నారగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఒత్తిడితోనే రాజీనామా



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే ఒత్తిడితోనే సర్పంచ్ పదవికి రాజీనామా చేసినట్లు లక్ష్మిపురం గ్రామ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలోని రిటైడ్ ఉద్యోగుల భవనంలో శుక్రవారం ఆముదాలపెల్లి మల్లేష గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలు ముఖ్యంగా లక్ష్మిపురం గ్రామం నాలుగన్నర సంవత్సరాల క్రితం గ్రామ ప్రథమ పౌరుడిగా తనను ఎన్నుకున్నారని, ఇది ఓర్వలేని అధికార పార్టీ శాసన సభ్యుడు చల్లా దర్మా రెడ్డి నాలుగున్నర సంవత్సరాలుగా నానా ఇబ్బందులకు గురిచేస్తూ, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయకుండా అధికారులతో ఒత్తిళ్లు తీసుకువస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు, గ్రామానికి ఎలాంటి అభివృ చేయలేక సర్పంచ్ పదవికి రాజీనామ చేస్తున్నట్టుల తెలిపారు.

## కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కోనాపురం గ్రామంలో శుక్రవారం పరికి లచ్చయ్య గొర్రెల మందలపై కుక్కలు దాడి చేసి ఆరు గొర్రెలను చంపి, 20 గొర్రెలకు పైగా గాయాలు చేశాయి. సమాచారం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి బాలకృష్ణ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం పాటు, స్థానిక ఉప్పరపల్లి డాక్టర్ రాధికకు సమాచారమిచ్చి వైద్యం అందించాలని కోరారు. తక్షణం డాక్టర్ వచ్చి గాయపడిన గొర్రెలకు చికిత్ సఅందించారు. బాధిత కుటుంబానికి దాదాపు రూ.60 వేలకు పైగా నష్టపోయారు. వెంటనే ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ మండల సలహాదారుడు ఆవుల రాములు, స్థానికులు అమ్రు, కుక్కల రాజు, పోగుల అశోక్, బోయిని రాజు, పరికి అశోక్, మధు, బట్ట మేకల కొమురయ్య, తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించండి



**వరంగల్ వాయిస్, పరకాల :** మీసేవ కేంద్రాల నిర్వాహకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు. 2017నాటికి మీసేవ ట్రాన్జక్షన్స్ రూ.10కోట్లు దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు. ఒకప్పుడు మీసేవ నిర్వాహక కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని, నేడు ఒకరు బతకడం కూడా కష్టంగా మారిందని వారు అన్నారు. 2010లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని, కమిషన్లు పెంచాలని, ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని, ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు, ప్రతి సంవత్సరం చెల్లించే ఎంఎస్సీ ఫీజులు రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు. వాటితో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు పల్నాటి రాజేందర్, వేముల రాజేందర్, నారగాని రమేష్, పుల్లూరి సునీల్, అజయ్, వెంకట్ రెడ్డి, తదితర మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిదేవిని దర్శించుకున్న సాంబారి సాయి కుమార్



**వరంగల్ వాయిస్, రేగొండ :** శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని (వరలక్ష్మి వారం) పురస్కరించుకొని భద్రకాళి ఆలయం దగ్గరలోని శ్రీ లక్ష్మిదేవి అమ్మవారిని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత సాంబారి సాయి కుమార్ దర్శించుకున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వచ్చే ఎన్నికలలో మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ అర్చకులు సాయి కుమార్ కు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాత బీపీ మండల్

### డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీసీలకు రిజర్వేషన్ల కల్పనతోనే సామాజిక న్యాయం వెల్లివిరుస్తుందని పరితపించి సాధికారికంగా సిఫారసులు చేసిన బీపీ మండల్, బీసీల శకం ఆరంభకుడని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. మండల్ కమిషన్ అధ్యయనం చేస్తున్న, అప్పటి రాజకీయ అనిశ్చితి, సంక్లిష్ట పరిస్థితులలో కూడా అనేక సవాళ్లను అధిగమిస్తూ బీపీ మండల్ కఠోర పరిశ్రమ చేసి నివేదికను సమర్పించిన ధీశాలి అని శ్లాఘించారు. బీపీ మండల్ 105వ జయంతి వేడుకలు కాచిగూడలోని ఒక ప్రముఖ హెూటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ అధ్యయన వేదిక ఏర్పాటు చేసింది. వేదిక కన్వీనర్ డాక్టర్ చంద్రకుమార్ సభాధ్యక్షత వహించారు. జయంతి వేడుకలలో భాగంగా బీపీ మండల్ చిత్ర పటానికి పుష్ప మాల వేసి వివిధ రకాల పూలతో అంజలి ఘటించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, సామాజికవేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ఎం బాగయ్య, చంద్రపాల్ బాబా, ఎన్.శ్రీనివాస్, కె.రఘుపతి, వీరయ్య, మల్లేశం, దుర్గేష్, శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథి డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, రంగాలలో దామాషా మేరకు ప్రాతినిధ్యం లభించాలని, అందుకు ఆ రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లతోనే సాధ్యమని భావించిన బీపీ మండల్ నిర్దిష్టమైన సిఫార్సులను చేశారని పేర్కొన్నారు. మండల్ అధ్యయనం కొనసాగుతున్న రోజులలో నాటి కేంద్ర, పలు రాష్ట్రప్రభుత్వాలు సహాయ నిరాకరణ చేసినప్పటికీ అచంచలమైన దీక్షతో పని పూర్తి చేసి, సంపూర్ణ నివేదికను సమర్పించిన సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత బీపీ మండల్ అని కొనియాడారు. మండల్ సిఫార్సులతో 27శాతం విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు అమలులోకి రావడం చేత మన భారత దేశ సమాజంలో గొప్ప సామాజిక మార్పుకు బాటలు పడ్డాయని, ఆధునిక అభివృద్ధిని ఆ వర్గాల ప్రజలు అందుకోగలుగుతున్నారని డాక్టర్ వకుళాభరణం తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల భిక్ష బీపీ మండల్‌దే

### డాక్టర్ సంగాని మల్లేశ్వర్



**వరంగల్ వాయిస్, కేయూ :** భారతదేశంలో ఓబీసీలకు రిజర్వేషన్ల లో జరుగుతున్న అన్యాయానికి కేవలం జనగణన చేయక పోవడమే ప్రధాన కారణమని డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా ఫూలే ప్రాంగణంలో బీపీ మండల్ 105వ జయంతి సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓబీసీలు విద్యా, ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్ గా ఉన్నప్పటివేనని తెలిపారు. వెనుకబడిన తరగతులకు జరుగుతున్న అన్యాయాన్ని అనేక రకాల అధ్యయనాల ద్వారా 1980లో 40అంశాలతో కూడిన నివేదికను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేక సంవత్సరాల పాటు కాలయాపనతో అమలుకు నోచుకోలేదని అన్నారు. తదుపరి వచ్చిన వీపీ సింగ్ ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాల్లో 27శాతం రిజర్వేషన్లు అమలు చేసిందని, అదే మండల్ స్ఫూర్తితో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కుల వృత్తులకు, చేతి వృత్తులకు జవసత్వాలు కల్పించి గౌరవించిందని తెలిపారు. ఓబీసీల జనగణన చేయకుండా జాప్యం చేసిన బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో పాస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, ఆర్ సత్యనారాయణ, బింగి వెంకట్ నారాయణ, డాక్టర్ శివ నాగయ్య, ఎన్ గోవిందయ్య, ఎం మోహన్ రెడ్డి, ప్రకాష్ చారి, ఆర్ రామమూర్తి, డాక్టర్ వంగాల సుధాకర్, సింగతీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల సింగారం గ్రామ ఉత్సవ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గుండ్ల సింగారం గ్రామ ఉత్సవ కమిటీ నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ను అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా బానోత్ సింగ్లాల్, ముఖ్య సలహాదారులుగా పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, ముడావత్ రామచంద్రనాయక్, ఉపాధ్యక్షులుగా గుగులోట్ హనుమంతు, మాలోత్ రాజు (పులి)తో పాటు ప్రధాన కార్యదర్శిగా లావుడియా రాజు నాయక్, కార్యదర్శులుగా అజ్మీరా వెంకటేష్, గుగులోత్ శ్రీను, భూక్యా శ్రీను, కొర్ర ప్రమోద్, బానోతు రాజు (చిన్న), సంయుక్త కార్యదర్శి భాను ఈశ్వర్, భూక్యా మురళి, బోడ రాజేందర్, కోశాధికారి ముఖ్యమోహన్ నాయక్ (గాంధీ), సలహాదారులుగా లావుడియా ఈర్య నాయక్, భూక్యా ధర్మానాయక్, బానోత్ హరిలాల్ నాయక్, భూక్యా హరి సింగ్, జరుపుల తారా సింగ్, బానోత్ చోక్లా నాయక్, భానోత్ మంజు నాయక్ లను ఏకగ్రీవంగా గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లావుడియా రవి నాయక్ మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ గతంలో వివిధ చోట్లలో తీజ్ పండుగను నిర్వహించుకునేవారని, గత ఐదు సంవత్సరాల నుంచి ఒకే చోట తీజ్ పండుగను జరుపుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ విధంగా వివిధ పండుగలు ఉమ్మడిగా జరుపుకోవాలని కోరారు . కల్పనా సింగల్ మాట్లాడుతూ గుండ్ల సింగారంలో మొత్తం తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా జరుపుకోవడం అందులో నేను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ సంతుసేవాలాల్ మహారాజ్ మేరా మా యడి గిరిజనుల ఆరాధ్య దేవతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ అజ్మీరా వెంకటేష్, మాలోత్ రాజు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమలను విస్మరించిన పార్టీలను బొంద పెడదాం



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** కురుమలను విస్మరించిన పార్టీలను బొంద పెడదాం దయ్యాల శ్రీనివాస్ కురుమ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం దయ్యాల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ కురుమ సోదరులారా ఇకనైనా కళ్లు తెరవాలని, కురుమలను లెక్కచేయని పార్టీలను, ఆ పార్టీలకు తాబేదారులుగా కొనసాగుతున్న కురుమ సంఘం నాయకులను బహిష్కరిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణలో అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల్లో ఒక్క సీటు కూడా కురుమలకు కేటాయించకపోవడం అత్యంత అవమానకరమన్నారు. బీఆర్ఎస్ సహా కురుమలను పక్కన పెట్టిన పార్టీలను మనమూ పక్కన పెడదామని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను బహిష్కరించి, సరైన బుద్ధి చెబుదామని హెచ్చరించారు. కులంతో కలిసిరాని నాయకులు ఒక్క క్షణం కూడా వారి పదవుల్లో ఉండడానికి వీలు లేదన్నారు.

# జాతీయ దళిత సదస్సును జయప్రదం చేయండి

## కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రేపటి నుంచి ప్రారంభమయ్యే దళిత ఎజెండాపై జరిగే రెండు రోజుల జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగిన కేవీపీఎస్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 76సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో దళితులు నేటికీ అంటరానివారీగా పూరి గుడిసెల్లో నివసిస్తూ తీవ్రమైన వివక్షకు గురవుతున్నారని, నేటికీ అనేక మంది దళితులకు సెంటు భూమి లేదన్నారు. దళితుల అభివృద్ధికి ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వలన ఉన్న రిజర్వేషన్లు దళితులకు దక్కక మరింత వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దళితులపై దాడులు, అత్యాచారాలు, నగ్న ఊరేగింపులు పెరిగాయని మండిపడ్డారు. విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వలన రిజర్వేషన్లు అందకుండా దళితులకు అన్యాయం చేస్తుందన్నారు. దళితులకు ఉపాధి కల్పన కోసం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, రాజ్యాంగ రక్షణ కోసం రాజ్యాంగంలోని హక్కులను సాధించుకొనేందుకు ఈ జాతీయ సదస్సు వేదికగా చర్చించనున్నట్లు తెలిపారు. యూజీసీ మాజీ చైర్మన్ థరూర్, మాజీ ఐఏఎస్ అధికారి రాజశేఖర్ ల నాయకత్వంలో హైదరాబాద్ లోని టూరిస్ట్ ప్లాజాలో జరిగే ఈ సదస్సును ప్రజలు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ, కార్మిక వర్గం తమ వంతు మద్దతు ఇవ్వాల్సిందిగా కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, సహా కార్యదర్శులు కనకం కావ్య శ్రీ, గడ్డం అశోక్, బోట్ల కుమార్, మామిడి రమేష్, హర్షం రామ్ కి, బొట్ల సారంగం పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసి సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడానికి బీఎల్ఓ లు పనిచేయాలని తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. ఈనెల 26, 27 తేదీలలో ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపైనింగ్ డే ఉన్న సందర్భంగా తొర్రూరు మండలంలోని 74 పోలీస్ స్టేషన్లకు సంబంధించిన బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బీఎల్వోలు అందరూ ఈ రెండు రోజులు పోలింగ్ స్టేషన్ల లో అందుబాటులో ఉండి నూతన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించడం, మరణించిన ఓటర్ల తొలగింపు కార్యక్రమం, చేర్పులు, మార్పులు కార్యక్రమాలు త్వరగా చేపట్టాలన్నారు. 01,10,2023 తేదీని ప్రామాణికంగా చేసుకొని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరి నుంచి నూతన ఓటుకు దరఖాస్తుల స్వీకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రామారావు, ఎలక్షన్ మొబిలైజర్ రాయిపల్లి యాకయ్య, ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురహరి రమేష్, దయ్యాల రవిలు శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంగల రాజ్ కుమార్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కౌడగాని రాజవీర్ పాల్గొన్నారు.

## రేపు భగవద్గీత శ్లోక పఠన పోటీలు




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రేపు ఉదయం 10 గంటలకు ములుగు రోడ్డు లోని సప్తధాము హాల్ లో భగవత్ గీత శ్లోక పఠన పోటీలు నిర్వహిస్తున్నామని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ప్రతి పౌరుడు భగవద్గీత విశిష్టత తెలుసుకొని జీవించాలని, అన్ని సందర్భాలకు భగవద్గీతలో పరిష్కారాలు ఉన్నాయని, అందుకు ప్రతి వారు ఒక భగవద్గీత ఉంచుకొని ప్రతి రోజు వీలైనంత చదవాలని, ఈ సందేశాన్ని అందరికి చేరేలా చేసేందుకు ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఉచితంగా భగవద్గీత పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. పోటీలు 12 ఏళ్ల లోపు పిల్లలకు వేరుగా, 13 నుంచి 30 ఏళ్ల లోపు వారికీ వేరుగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల నాలుగో ఆదివారం నిర్వహిస్తామని మొదటి బహుమతి రూ.3116, రెండో బహుమతి రూ.2116, మూడో బహుమతి రూ.1116 ఇస్తామని అన్నారు . మరొక ట్రస్టీ బండారు సాయి నారాయణ మాట్లాడుతూ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారపు సదాశివుడు, గందె ఉమాశంకర్, రేపాల రాంచందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ఏఐసీసీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పుల్లయ్య బోడు గ్రామంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య ఈర్యా ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ ద్వారానే ఇందిరమ్మ సంక్షేమ పాలన సాధ్యమౌతుందని అన్నారు. రాష్ట్రంలో యువతకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగ ఖాళీల ను భర్తీ చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గడిచిన 10 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గృహలక్ష్మి, బీసీ బంధు కార్యక్రమాలు మరోసారి ప్రజలను మోసం చేస్తూ ఎన్నికలలో లబ్ధి పొందే కోసమే ఈ పథకాలను తీసుకువచ్చి మరోమారు మోసం చేస్తున్నారని వివరించారు. , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, బోజేరువు, ఉప సర్పంచ్ కుసుమ సతీశ్, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ సింగం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, మైదం రాకేష్, సింగం అరుణ్, రమేష్ బాబు, ధర్మ, బాలు, సుమన్, వాల్య, వెంకన్న, నవీన్ పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో గీత కార్మిక సంక్షేమం చేర్చాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మునుగోడు ఎన్నికలలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీల మేనిఫెస్టోలో కల్లుగీత కార్మిక సంక్షేమం ఉండేలా చూసి వాటిని అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు అష్ట కష్టాలు పడుతూ ఏ ఆదరణకు నోచుకోకుండా, అత్యంత ప్రమాదకరమైన వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. మొన్న జరిగిన మునుగోడు ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లు గీత కార్మిక సంఘంలోని ఐదు డిమాండ్లైన సేఫ్టీ మోకు, అందరికి ద్విచక్ర వాహనాలు, వైన్ షాపులు సొసైటీలకు ఇస్తామని, గీతన్న బంధు, మెడికల్ బోర్డు నిబంధనలు ఎత్తివేస్తామని తదితర హామీలు ఇచ్చి నెరవేర్చలేక పోయాయని తెలిపారు. కనీసం వృత్తిలో ప్రాణం పోకుండా సేఫ్టీమోకును త్వరగా అందించాలని గీత కార్మికులు, గౌడ సంఘాలు గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అందరినీ విస్మయానికి గురిచేస్తుందన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో నీరా ప్రాజెక్టులను నెలకొల్పి గీత కార్మికులకు, గౌడలకు అండగా నిలవాలని, గీత వృత్తిని రక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఉద్యమ ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడలోని సెయింట్ అగస్టీన్ హైస్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్ల కోసం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ నమోదు ప్రక్రియపై అనుమానాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ల పనితీరును జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు పరిశీలించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీవో నరసింహారావు, తాసిల్దార్ సైదులు, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ రాజు, సీఐ రాజు, ఎస్సై పవన్ తదితరులు ఉన్నారు.ద

## పార్టీలకతీతంగా దళిత బంధు ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితులందరికీ మంజూరు చేయాలని పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన దళిత యువకులు స్థానిక గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ భర్త సుంకరి సాంబయ్య పార్టీ కండువా కప్పుకుంటేనే దళిత బంధు జాబితాలో మీ పేరు నమోదు చేస్తామని అని అన్నారని మండిపడ్డారు. అంతేకాకుండా గ్రామంలో చోటా మోటా నాయకులు తయారై పైసలు వసూలు చేస్తున్నారని వాపోయారు. దళిత బంధు అర్హుల జాబితాను గ్రామ సభల ద్వారా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ప్రతి దళిత నిరుపేద కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి పేద దళితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మేకల స్వామి, మాదాసి దేవేందర్, మాదాసి రమేష్, మాదాసి రాజేందర్, మాదాసి సునీల్, మాదాసి రాజు, చింటూ పాల్గొన్నారు.

## ఆదర్శ బ్లైండ్ స్కూల్‌లో అన్నదానం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన హేమ (చేయూత ఫౌండేషన్ ) సహకారంతో వరంగల్, ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారులకు 239వ రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కన్నె రాజు బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్,రాంప్రసాద్, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ, బిటుకూరి యాకయ్య, జ్యోతి, భావన, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తీక్ పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నిరీక్షణకు తెర

## జాతీయ అవార్డుపై చంద్రబోస్





నాటు నాటు' పాటకుగానూ అంతర్జాతీయ వేదికపై ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్న ఆయన భారతదేశం ప్రతిష్మాత్మకంగా భావించే జాతీయ పురస్కారాన్ని గెలుచుకున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పంజా వైష్ణవ్ తేజ్, రకుల్ జంటగా నటించి 'కొండపొలం' చిత్రంలో 'ధం ధం ధం' పాటకు ఉత్తమ గీత రచన విభాగంలో చంద్రబోస్‌ను జాతీయ పురస్కారం వరించింది. ఆయనకు దక్కిన తొలి నేషనల్ అవార్డ్ ఇది. ఈ సందర్భంగా ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. 'ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకుని రచ్చ గెలిచాను. ఇప్పుడు 'కొండపొలం'లో పాటతో జాతీయ పురస్కారం సాధించి ఇంట గెలిచాను. ఇంత కన్నా ఆనందం ఏముంటుంది. ఈ ఏడాదిలో జీవితమే సఫలమైనట్లు అనిపిస్తుంది. నా ఇన్నాళ్ల శ్రమ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చినట్లయింది. ఈ జాతీయ అవార్డు గెలుచుకోవడమన్నది నా 15 ఏళ్ల కల. ప్రతి ఏడాది ఎదురుచూడడం నిరుత్సాహపడడం మామూలు అయిపోయింది. అలా ఎదురుచూడడం కూడా అలవాటైపోయింది. కానీ ఈసారి మాత్రం చాలా సంతోషంగా ఉంది. అంతకుమించి సంతృప్తిగానూ ఉంది. అడవి, మన పర్యావరణం, అది మనకు చే?స మేలు గురించి చక్కటి సాహిత్యం ఈ పాట రాశాను. దాని భావాన్ని, పాటను జ్యూరీ గుర్తించింది. చిన్న సినిమా.. పెద్ద సినిమా అని కాదు.. మనం ఓ పాటను నిజాయతీగా.. నిబద్ధతతో రాస్తే దానికి రావాల్సిన గుర్తింపు దానంతట అదే వస్తుందన్న నమ్మకం మరోసారి నిజమైన సందర్భమిది. అసలు నేను 'ఆర్‌ఆర్‌ఆర్', 'పుష్ప' చిత్రాల్లోని పాటల్లో దేనికైనా అవార్డు వస్తుందనుకున్నా. కానీ ఈ గీతానికి వస్తుందని అసలు ఊహించలేదు. వాస్తవానికి ఈ పాట జనాల్లో ఎక్కువ వినిపించకపోయినా... దీంట్లో పర్యావరణం గురించి ఓ గొప్పతనం ఉంది. ఈ 69వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రకటన కార్యక్రమం చూస్తుంటే.. తెలుగు పాటల అవార్డుల వేడుకలా అనిపించింది. ముఖ్యంగా తెలుగు సినిమా సంగీతంలోని నాలుగు విభాగాల్లో సత్తా చాటడం మరింత ఆనందాన్ని కలిగించింది. ప్రస్తుతం నేను 'పుష్ప2' పాటల పనిలో ఉన్నా. ఇప్పటికే మూడు పాటలు రెడీ అయ్యాయి. మరోపాట పూర్తి చేసే పనిలో ఉన్నా' అని తెలిపారు.

# ట్రాన్స్ జెండర్‌గా ..

భజరంగీ భాయిజాన్, గ్యాంగ్స్ ఆఫ్ వాసిపూర్, బద్లాపూర్, సాక్రేడ్ గేమ్స్ , లాంటి చిత్రాలతో విలక్షణ నటుడిగా బాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్నాడు నవాజుద్దీన్ సిద్ధిఖీ తన పాత్రలతో ప్రేక్షకులను నవ్వించడం, భయపెట్టించడం, ఏడిపించడం ఈ యాక్టర్‌కు వెన్నతో పెట్టిన విద్య. ఇక నవాజుద్దీన్ సిద్ధిఖీ నటిస్తున్న తాజా చిత్రం హడ్డి. ఇప్పటికే 'తాల్' సినిమా ద్వారా ట్రాన్స్‌జెండర్‌గా సుస్మితసేన్ అలరించగా.. నవాజుద్దీన్ కూడా హడ్డి చిత్రంలో అలాంటి పాత్రతో వస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రాన్స్‌జెండర్‌గా నవాజుద్దీన్ కనిపించనున్నట్లు ట్రైలర్ గమనిస్తే తెలుస్తుంది. అమ్మాయిగా మారాలనుకునే హరి పాత్రలో నవాజుద్దీన్ నటిస్తుండగా. అతనికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. అతనికి జరిగిన అన్యాయ్యానికి ఎలా పగతీర్చుకున్నాడు అనేది ట్రైలర్‌లో చూడవచ్చు.


# ఆర్‌ఎక్స్ 100కు సీక్వెల్



కార్తికేయ హీరోగా, పాయల్ రాజ్ పూత్ హీరోయిన్ గా అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆర్‌ఎక్స్ 100 సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్ ను నెగిటివ్ షేడ్స్ ఉన్న లేడీ పాత్రలో చూపించడం జరిగింది. హీరోయన్‌గా ఆ సినిమా పాయల్ కి మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ ఒక్క సినిమా హీరో కార్తికేయ, హీరోయిన్ పాయల్ రాజ్ పూత్ తో పాటు దర్శకుడు అజయ్ భూపతికి మంచి ఇమేజ్ ను తెచ్చి పెట్టింది. పాయల్ రాజ్ పూత్ పదుల కొద్ది సినిమాల్లో నటించే అవకాశం సొంతం చేసుకుంది. హీరో కార్తికేయ కూడా చాలా సినిమాల్లో నటించాడు. దర్శకుడు అజయ్ భూపతి కి కూడా మంచి క్రేజ్ దక్కింది కానీ మహాసముద్రం సినిమాను తీసి పోగొట్టుకున్నాడు. ఆర్‌ఎక్స్ 100 తో స్టార్స్ అయిన ఆ ముగ్గురు కూడా ప్రస్తుతం గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దర్శకుడు అజయ్ భూపతి హీరో దొరక్క ఇబ్బంది పడుతూ ఉంటే, పాయల్ రాజ్ పూత్ హీరోయిన్ పాత్రలు లేక దిక్కులు చూస్తుంది. కార్తికేయ కూడా ఓ మోస్తరు సినిమాల్లో నటిస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తున్నాడు. ఇలాంటి సమయంలో కార్తికేయ సూపర్ హిట్ మూవీ 'ఆర్‌ఎక్స్ 100' సీక్వెల్ ను ప్రకటించాడు. తాజాగా ఆయన నటించిన బెదురులంక 2012 ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. ఆ సందర్భంగా సూపర్ హిట్ మూవీ ఆర్‌ఎక్స్ 100 పార్ట్ 2 ను రూపొందించబోతున్నట్లుగా ప్రకటించాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లుగా కూడా కార్తికేయ పేర్కొన్నాడు.

# మహేశ్ సినిమాతో బిజీగా రాజమౌళి

అల్ల అర్జున్‌కు అవార్డు రావడంపై ఆనందం బాహుబలితో పాన్ ఇండియాని ఆర్‌ఆర్‌ఆర్‌తో పాన్ వరల్డ్ ని షేక్ చేసిన దర్శధీరుడు రాజమౌళి ట్రిపుల్ తరవాత మహేష్ తో సినిమాను ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. మహేష్ సినిమాకు ఎలా లేదన్నా 3 ఏళ్లు టైం తీసుకునే ఆలోచనలో ఉన్న రాజమౌళి ఆ సినిమా తర్వాత నెక్స్ సినిమా ప్లానింగ్ ఉంటుందని తెలుస్తుంది. మహేష్ తో చేసే సినిమా కూడా రెండు భాగాలుగా ఉంటుందని టాక్. అలా అయితే మరో ఏడాది అంటే నాలుగేళ్ల పాటు రాజమౌళి మహేష్ సినిమా ఉంటుంది. ఇక ఆ తర్వాత జక్కన్న తన లిస్ట్ లో ఒకరిద్దరి హీరోల పేర్లు ఉంచుకున్నాడు. అందులో ఎన్.టి.ఆర్, ప్రభాస్‌లు ఉన్నారు. ఆల్రెడీ ఎన్.టి.ఆర్ తో సినిమాలు చేసిన రాజమౌళి మరో సినిమా ప్లానింగ్ ఉన్నట్టు తెలుస్తుంది. మరో పక్క ప్రభాస్ తో కూడా రాజమౌళి సినిమా ఉంటుందని టాక్. అయితే లేటెస్ట్ గా రాజమౌళి అల్లు అర్జున్ తో కూడా సినిమా చేయాలని ఆలోచిస్తున్నాడట. మహేష్ సినిమా తర్వాత మాక్సిమం అల్లు అర్జున్ తోనే జక్కన్న సినిమా ఉండే ఛాన్స్ ఉందట. పుష్ప 1 సినిమాలో తన నటనకు గాను అల్లు అర్జున్ నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డు అందుకున్నాడు. అల్లు అర్జున్ ని అభినందించిన రాజమౌళి పుష్ప తగ్గేదేలే కంగ్రాట్స్ బన్నీ అని ట్వీట్ చేశారు. అంతకుముందు కూడా అల్లు అర్జున్ సినిమాకు పడే కష్టాన్ని గురించి రాజమౌళి ప్రశంసించారు. సో ఈ సమీకరణాలను చూస్తుంటే అల్లు అర్జున్ తో రాజమౌళి సినిమా త్వరలోనే ఉండబోతుందని అర్థమవుతుంది. తన ప్రతి సినిమాలో తన ప్రతి పాత్రతో తెలుగు ఆడియన్స్ ని ఫ్యాన్స్ ని మెప్పిస్తూ వస్తున్న అల్లు అర్జున్.. తన ప్రతి సినిమాతో తన ప్రతి స్టెప్ తో తెలుగు సినిమా స్థాయిని పెంచుతూ వస్తున్న రాజమౌళి ఇలా ఈ ఇద్దరు కలిసి సినిమా చేస్తే మాత్రం రికార్డులన్నీ సైడ్ అయిపోవాల్సిందే. తప్పకుండా ఈ కాంబో సెట్ అయ్యి తెలుగు సినిమా స్టామినా మరోసారి ఇంటర్నేషనల్ లెవెల్ లో రీ సౌండ్ వినిపించాలని ఆడియన్స్ కోరుతున్నారు. మహేష్ తర్వాత అల్లు అర్జున్ ఆ తర్వాత తారక్, ప్రభాస్ రాజమౌళి సినిమాల ప్లానింగ్‌తో ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తుంది..



# ఇనగాలకే టికెట్ ఇవ్వండి

**తొలి జాబితాలోనే పేరు ప్రకటించాలి**

**పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నేతల డిమాండ్**

**లేకుంటే మూకుమ్మడి రాజీనామా**



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థానాలకు ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తోంది. ఇందులో భాగంగా వివిధ నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ నేతలు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పరకాల నియోజకవర్గం సీటుపై పలువురి చూపు పడింది. అయితే ఎవరికో ఒకరికి కాకుండా కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇనగాల వెంకట్రామ్ రెడ్డికే టికెట్ కేటాయించాలన్న డిమాండ్ కాంగ్రెస్ శ్రేణుల నుంచి వస్తోంది. ఈ మేరకు పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అన్ని మండలాలు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ లోని టీపీసీసీ ఎలక్షన్ కమిటీ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఇనగాలకు అన్ని అర్హతలున్నాయని, తొలి జాబితాలోనే ఆయన పేరు ప్రకటించాలని పరకాల నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలు, పరకాల పట్టణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు డివిజన్ల అధ్యక్షులు, జిల్లా నాయకులు కోరారు. లేకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేసేందుకు మేమంతా సిద్ధమంటూ ప్రకటించారు.

**పూర్వ వైభవం తీసుకొస్తాం..**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దరఖాస్తును టీపీసీసీ పరిశీలించి టికెట్ కేటాయిస్తే పరకాల నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. నియోజవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని, నిరుద్యోగం రూపు మాపి రాజకీయాలకు కొత్త అర్థం చూపుతామంటూ పరకాల నియోజకవర్గం ప్రజలకు భరోసా ఇస్తున్నారు. పరకాల నియోజవర్గంలో అభివృద్ధి శూన్యత, రాజకీయ అస్థిరతకు స్థానిక నాయకులే కారణమంటున్నారు. నేటికీ నియోజకవర్గంలో కనీస సౌకర్యం లేని గ్రామాలు, తండాలు ఎన్నో ఉన్నాయని, విద్య, వైద్యానికి ఇంకా దూరంగానే ఉన్నా మేమే గొప్ప నాయకులం, అభివృద్ధి ప్రధాతలం అని చెప్పుకుంటున్న నాయకులు సిగ్గుపడాలంటున్నారు. పరకాల నియోజకవర్గం నుంచి ఎంతమంది టికెట్ ఆశించినా స్థానిక నాయకుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికే టికెట్ వస్తుందన్న భరోసా వ్యక్తం చేస్తున్నారు.

**కార్యకర్తలకు అండగా..**

పరకాల నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు ఇనగాలకు మెండుగా ఉన్నాయని, గత 12 సంవత్సరాలుగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్లు అనే రీతిలో పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సారి పరకాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయమంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఆశాభావం ప్రకటిస్తున్నారు.

**టికెట్ ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామా..**

అధిష్టానం ప్రకటించనున్న తొలి జాబితాలో తమ నాయకుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేరు లేకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేయడం ఖాయమంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హెచ్చరిస్తున్నారు. పరకాల నియోజకవర్గ నుంచి శుక్రవారం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దరఖాస్తు సమర్పించిన వారిలో పీసీసీ కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు చాడ కొమురరెడ్డి, కొండేటి కొముర రెడ్డి, పరకాల మండల సీనియర్ నాయకులు నాలుబోల కృష్ణ, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గుడెప్పాడు ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి, నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, 17వ డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా.మలహాల్ రావు, పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గుండాల క్రాంతి, ఇనగాల యువసేన గౌరవ అధ్యక్షుడు బొమ్మతి చంద్రపాల్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ సామెల్, పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**42మంది సెక్టోరల్ అధికారుల నియామకం**





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల విధులు అత్యంత ప్రాముఖ్యమైనవని, వారు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లో సీపీ రంగనాధ్ తో కలిసి సెక్టోరల్, పోలీస్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకోసం 42మంది సెక్టోరల్ అధికారులను నియమించామన్నారు. వారు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా, ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే మార్గదర్శకాలను పాటిస్తూ రానున్న ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన చూసుకోవాలన్నారు. ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సీపీ రంగనాథ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓలు రమేష్ కుమార్, శ్రీనివాస్, ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్, పోలీస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాళీ అవుతోంది

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**




**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలం బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు ప్రముఖ సామాజికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ధరావత్ తండా, గోప్యా నాయక్ తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు శుక్రవారం బీఆర్ ఎస్ లో చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు చెందిన హైదరాబాదులోని నివాసంలో వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ సుమచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో యూత్ అధ్యక్షుడు బానోత్ జగన్, కాంగ్రెస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు ధరావత్ కీమా నాయక్, బి.సురేష్, బి.అశోక్, జి.అశోక్, ఎ.సిద్దు, ఎ.గౌతం, జె.వినోద్, కె.సందీప్, బి.ప్రవీణ్, బి.వెంకన్న, బి.నితీష్, సాయి, సుమన్, యాకు శ్రీను, వంశీ, యాకన్న, రవి, యాకన్న, హరీష్, నవీన్, చంద్రభాన్, సోమన్న, కీమా శ్రీరామ్, మంగర్ శంకర్, నవీన్ రాజు, స్వామి, రమేష్, సోమన్న తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల సమన్వయకర్త పల్లా సుందర్ రాంరెడ్డి, సర్పంచ్ బానోత్ గేమా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవా నాయక్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు





**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రవాణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా నగరంలోని అమ్మవారి ఆలయాల్లో అంగరంగ వైభవంగా వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. భక్తుల కొంగుబంగారమైన కాకతీయుల ఆరాధ్యదైవం చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో అర్చకులు నాగిళ్ళ శంకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి మూలవిరాట్టుకి నవకలశాభిషేక, సుగంధ ద్రవ్యోదకం, పంచామృతాలతో విశేషంగా అభిషేక నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిగింది. వరంగల్ ఎంజీఎం రోడ్ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం, చిల్బార్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి వరలక్ష్మీ వ్రతాలు చేశారు. శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ వరలక్ష్మీ పూజలు నిర్వహించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com